## రూ. 17,160 విలువైన మద్యం పట్టివేత


మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

గిర్మాజీపేట, నవంబర్ 7 : గడువు తీరిన, ప్రభుత్వ అనుమతి లేని రూ. 17,160 విలువైన మద్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రుద్రాక్షిణి మెస్‌లో పనిచేసే బండి మల్లికార్జున్, రాసమల్ల పవన్ గడువు తీరిన మద్యం విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి బాటిళ్లను స్వాధీనం చేసుకొని విచారణ కోసం ఇంతేజార్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు. టాస్క్‌ఫోర్స్ సీఐ లవన్‌కుమార్, ఎస్సై నర్సింహారావు పాల్గొన్నారు.

## ఏడుగురు వాహనదారులకు జరిమానా

సుబేదారి, నవంబర్ 7 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఏడుగురికి కోర్టు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ జీ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 43 మందికి రూ.60,800 జరిమానా, ఇద్దరికి కోర్టు జైలు శిక్ష విధించినట్లు సీఐ సీతారెడ్డి తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★I, **PASTA CHINNA VENKAIAH, S/o. PASTAM EDUKONDALU,** R/o. H.No. 17-2-284/3, Koya Wada, Karimabad, Warangal, T.S.,- 506002, India. have Changed my Surname to **PASTAM CHINNA VENKAIAH** and solemnly declare.
NTW-00

**CHANGE OF NAME**
★I, **PASTA JYOTHI, W/o. PASTAM CHINNA VENKAIAH,** R/o. H.No. 17-2-284/3, Koya Wada, Karimabad, Warangal, T.S.,- 506002, India. have Changed my Surname to **PASTAM JYOTHI** and solemnly declare.
NTW-00

**CHANGE OF NAME**
★I, **THALLAPALLY JAYA RAMBABU** (New Name), Previously called **JAYARAMBABU TALLAPALLI** (Old Name) and Residing at H.No. 3-9-620/1, Road No.1, Reddy Colony, Hanumakonda District, Telangana.State., India and Solemnly Declare.
NTW-000

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**సేల్స్ రీప్రజెంటివ్స్ కావలెను**
★శ్రీ కృష్ణ చపాతి మేకింగ్ సర్వీస్ నందు పని చేయుటకై కావలెను. నెలకి జీతం: 4000/- అదనంగా ఒక చపాతి ఆర్డర్‌పై కమీషన్ ఇవ్వండం జరుగుతుంది. సెల్: 9000967965.
NTW-00

**WANTED**




★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**DISTRIBUTORS WANTED**
★Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# జల సిరి

- నిండుకుండల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా చెరువులు
- తాగు, సాగు నీటికి తప్పిన గోస
- ఎస్సారెస్పీ, దేవాదులతో మెరుగైన నీటి లభ్యత
- పచ్చబడిన 14 లక్షల ఎకరాల ఆయకట్టు
- ఆరు జిల్లాల్లో 6,030 చెరువులు
- ఈ దఫా వానకాలంతో సమానంగా యాసంగిలో పంటలు సాగయ్యే అవకాశం

వరంగల్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : తెలంగాణలోని పల్లెలు కొత్త రూపు సంతరించుకున్నాయి. ఎక్కడ చూసినా నీళ్లే కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు వరంగల్ ఉమ్మడి జిల్లాకు వరప్రదాయినిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పీ కాల్వలకు మరమ్మతులు చేయడం, దేవాదులను స్థిరీకరించడంతో ఆరు జిల్లాలు సస్యశ్యామలంగా మారాయి. దేవాదుల ప్రాజెక్టు రిజర్వాయర్లు, కాల్వల పెండింగ్ పనులను పూర్తి చేయడం కరువు ప్రాంతాలకు కలిసి వచ్చింది. మొత్తంగా సాగు నీటి ప్రాజెక్టులతో ఉమ్మడి జిల్లాలోని దాదాపు ప్రతి చెరువుకూ నీళ్లు చేరాయి. మిషన్ కాకతీయ పథకంతో చెరువులను బాగు చేయడంతో నీళ్లన్నీ నిల్వ ఉంటున్నాయి. పంటలకు ఏడాదంతా సరిపోయేలా నీటి వనరులు ఉన్నాయి.

మన నీళ్లు మనకే నినాదం సాకారమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుతో ప్రతి ఎకరాకు సాగునీరు అందుతున్నది. తాగేందుకు నీళ్లు లేని పరిస్థితి నుంచి నడి ఎండాకాలంలోనూ ఎక్కడ చూసినా నీళ్లే అనేలా తెలంగాణలో మార్పు వచ్చింది. సీఎం కేసీఆర్ కృషితోనే ఇది సాధ్యమైంది. సమగ్ర అభివృద్ధిలో కీలకమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రణాళికలో భాగంగా కేసీఆర్ సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో అన్ని గ్రామాలకు సాగునీరు చేరుతున్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, దేవాదుల ఎత్తిపోతల కింద ఉన్న భూములకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా చర్యలు చేపట్టింది. వేగంగా పనులు పూర్తి చేసింది. ఇప్పుడు యాసంగిలోనూ ప్రతి ఎకరాకు పుష్కలంగా సాగునీరు అందుతున్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు(ఎస్సారెస్పీ) కింద లోయర్ మానేరు డ్యాం నుంచి వర్ధన్నపేట మండలం ఇల్లంద వరకు మొదటి దశలో 5,05,725 ఎకరాల ఆయకట్టు ఉన్నది. రెండో దశ పరిధిలో ఇల్లంద తర్వాత నుంచి సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వరకు 3,65,000 ఎకరాల ఆయకట్టు ఉన్నది. రెండు దశల్లోని మొత్తం 8.70 లక్షల ఆయకట్టుకు యాసంగిలో నీటి సరఫరా అవుతున్నది. ఎస్సారెస్పీ రెండు దశల్లో పంటల సాగు అవసరాలతో పాటు చెరువులు, రిజర్వాయర్లకు నీటి సరఫరా మెరుగైంది. వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ పాత జిల్లాల పరిధిలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు కింద ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందుతున్నది. సాగు అవసరాల కోసం దాదాపు 40 టీఎంసీల వరకు నీటి విడుదల చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిది. ఉమ్మడి జిల్లాలో ఎస్సారెస్పీ రెండు దశల్లో కలిపి 4,72,287 ఎకరాల ఆయకట్టు ఉన్నది. హనుమకొండ సర్కిల్ పరిధిలోని హుజూరాబాద్, హనుమకొండ, మహబూబాబాద్ డివిజన్లలో ఈ ఆయకట్టు ఉన్నది. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన 31 డిస్ట్రిబ్యూటరీలను నీటి విడుదలకు అనుగుణంగా ప్రభుత్వం తీర్చిదిద్దింది.


నిండుగా ప్రవహిస్తున్న ఎస్సారెస్పీ కాల్వ

**దేవాదులతో భరోసా..**

ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జల వనరుల శాఖకు కొత్త రూపు తెచ్చింది. ప్రాజెక్టులు, కాల్వలు, చెరువులు, రిజర్వాయర్లు, పంపుహౌస్‌ల నిర్వహణ పక్కాగా ఉండేలా మార్పులు చేసింది. వరంగల్ పాత జిల్లా పరిధిని వరంగల్, ములుగు చీఫ్ ఇంజినీర్(సీఈ) సర్కిళ్లుగా ఏర్పాటు చేసింది. రెండు సర్కిళ్లలో కలిపి 13.86 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నది. వరంగల్ సీఈ పరిధిలో 9.64 లక్షల ఎకరాలు, ములుగు సీఈ పర్యవేక్షణలో 4.22 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నది. ప్రతి ఎకరాకు ఏడాది పొడవునా సాగు నీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసింది. దేవాదుల, ఎస్సారెస్పీ ఆయకట్టును స్థిరీకరించే సమ్మక్క బరాజ్(తుపాకులగూడెం) పనులు పూర్తయ్యాయి. 6.94 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ బరాజ్ పనులు పూర్తయ్యాయి. 1,143 మీటర్ల పొడవుతో ఉండే ఈ బరాజ్‌లో 59 రేడియల్ గేట్లను అమర్చారు. రూ.1,508 కోట్ల అంచనాతో పనులు పూర్తి చేశారు. తుపాలగూడెం బరాజ్ బహుళార్థ సాధక ప్రాజెక్టు. ఇక్కడ 240 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి జరిగేలా దీని నిర్మాణం జరుగుతున్నది. తుపాకులగూడేనికి పైన గంగారం వద్ద ఏర్పాటు చేసిన పంపులతో ఎత్తిపోతల ద్వారా దేవాదుల ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందుతున్నది. దేవాదుల వద్ద గోదావరి నీటి మట్టం 71 మీటర్లు ఉన్నప్పుడే మోటర్లు నడుస్తాయి. వానకాలంలోనే ఈ మేరకు నీటి మట్టం ఉంటున్నది. గోదావరిలో వరద ఉన్న రోజుల్లోనే పంపింగ్ ఉంటుంది. ఇలా గరిష్ఠంగా ఏడాదిలో మూడు నెలలపాటే నీటి సరఫరా ఉంటుంది. వరద తక్కువ ఉన్న సీజన్లలో ఒక్కోసారి వానకాలం పంటలకు సైతం ఇబ్బంది అవుతున్నది. దీంతో ఏడాది పొడవునా పంటలకు సాగునీరు అందించే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద బరాజ్ నిర్మాణం చేపట్టారు. దేవాదుల పంప్ హౌస్‌కు ఐదు కిలోమీటర్ల దిగువన ఈ బరాజ్‌ను 92 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తున్నారు. 83 మీటర్ల మేరకు నీటిని నిల్వ చేయడం వల్ల దేవాదుల వరకు బ్యాక్ వాటర్ ఉంటున్నది. ఏడాది పొడవునా పంపులు నడిచేలా 71 మీటర్ల వరకు నీటి మట్టం ఉంటున్నది. తుపాలగూడెం బరాజ్ నిర్మాణం పూర్తయితే దేవాదుల ప్రాజెక్టు పరిధిలో ఉండే పాత వరంగల్, సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల్లోని 6.21 లక్షల ఎకరాలకు సాగునీరు అందనున్నది. దీంతో ఎస్సారెస్పీ పరిధిలోని 7.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ అవుతుంది.

| జిల్లా | ఎస్సారెస్పీ ఆయకట్టు(ఎకరాలు) |
|---|---|
| వరంగల్ | 1,08,407 |
| మహబూబాబాద్ | 84,922 |
| జనగామ | 83,635 |
| హనుమకొండ | 64,937 |
| ములుగు | 49,705 |
| జయశంకర్ భూపాలపల్లి | 35,680 |

| జిల్లా పేరు | చెరువులు |
|---|---|
| హనుమకొండ | 671 |
| వరంగల్ | 1,050 |
| ములుగు | 889 |
| జయశంకర్ భూపాలపల్లి | 914 |
| జనగామ | 946 |
| మహబూబాబాద్ | 1,560 |
| మొత్తం | 6,030 |


## చకచకా ఐడీవోసీ నిర్మాణం

- చురుగ్గా సాగుతున్న ఫౌండేషన్ పనులు
- పదకొండు మంది అధికారులకూ క్వార్టర్లు
- పద్దెనిమిది నెలల్లో పూర్తి చేసేందుకు ప్లాన్
- పర్యవేక్షిస్తున్న ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు

వరంగల్, నవంబర్ 7(నమస్తేతెలంగాణ) : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ(ఐడీవోసీ) నిర్మాణం చురుగ్గా సాగుతున్నది. సాధ్యమైనంత త్వరలో ఫౌండేషన్ పనులను పూర్తి చేయాలనే పట్టుదలతో అధికారులు ముందుకు వెళ్తున్నారు. వరంగల్‌లో నర్సంపేట రోడ్డులోని ఆజంజాహీ మిల్స్ గ్రౌండ్ స్థలంలో ఐడీవోసీ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు 18 ఎకరాల భూమి కేటాయించింది. నిర్మాణ పనులకు గత జూన్ 17న రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ భూమి పూజ చేశారు. ఐడీవోసీతో పాటు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారుల క్వార్టర్ల నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసింది. ఆర్‌అండ్‌బీ శాఖ టెండర్ల ప్రక్రియ నిర్వహించింది. గౌరీశంకర్ ఇన్‌ఫ్రా టెండర్ దక్కించుకుంది. నిర్మాణ స్థలంలో ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు మట్టి నమూనాలు సేకరించారు. పరీక్షల అనంతరం డిజైన్‌పై ఒక నిర్ణయానికి వచ్చారు. పద్దెనిమిది నెలల్లో ఈ పనులను పూర్తి చేయడానికి గౌరీశంకర్ ఇన్‌ఫ్రా సంస్థ అగ్రిమెంట్ చేసుకుంది. ఇటీవల లెవలింగ్‌తో పాటు తమ సంస్థ కార్యాలయాల నిర్వహణ, ఇంజినీర్లు, లేబర్ ఉండేందుకు రేకులతో తాత్కాలిక షెడ్లు నిర్మించింది. కరెంటు, నీటి సరఫరా, డ్రైనేజీ వంటి కనీస వసతులను ప్రభుత్వం కల్పించింది. ఐడీవోసీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు పర్యవేక్షిస్తున్నారు.

**1.50 లక్షల చదరపు అడుగులు..**

ఇతర జిల్లాల్లో నిర్మించిన ఐడీవోసీల మాదిరిగానే వరంగల్ ఐడీవోసీ నిర్మాణం కోసం ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు జీ ప్లస్ టూతో డిజైన్ చేశారు. 1.50 లక్షల చదరపు అడుగులతో డిజైన్ రూపొందించారు. కొత్తగా ఏర్పడిన వరంగల్ జిల్లా కేంద్రంలో ఏ ప్రభుత్వ శాఖకు సొంత భవనం లేదని, అన్ని కార్యాలయాలు ప్రస్తుతం హనుమకొండలో కొనసాగుతున్నందున ఇక్కడ జీ ప్లస్ టూతో నిర్మిస్తే ఐడీవోసీ సరిపోదని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. దీంతో వరంగల్ ఐడీవోసీని జీ ప్లస్ త్రీ లేదా ఫోర్‌తో నిర్మించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. దీనికి అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టారు. ఐడీవోసీ పక్కన కలెక్టర్ కోసం ఒకటి, ఇద్దరు అదనపు కలెక్టర్ల కోసం రెండు క్వార్టర్లు వేర్వేరుగా, ఎనిమిది మంది జిల్లా స్థాయి అధికారుల కోసం జీ ప్లస్ వన్‌తో రెండు క్వార్టర్లు (ఒక్కో క్వార్టర్‌లో నలుగురు ఉండేలా) నిర్మించేందుకు ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు డిజైన్ చేశారు. నిర్దేశిత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేసే పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తున్నారు.

వరంగల్‌లో చకచకా సాగుతున్న ఐడీవోసీ నిర్మాణ పనులు


## పాముకాటుతో చిన్నారి మృతి


శిరీష (ఫైల్)

నర్సంపేట రూరల్, నవంబర్ 7 : తోటి పిల్లలతో ఆడుకుంటున్న చిన్నారిని పాము మృత్యువు రూపంలో కబళించింది. ఈ ఘటన భోజ్యానాయక్ తండాలో మంగళవారం జరిగింది. స్థానికులు కథనం ప్రకారం.. తండాకు చెందిన జీపీ పంప్ ఆపరేటర్ నూనావత్ వీరన్న-కమల దంపతుల చిన్న కూతురు శిరీష (5) మాదన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్నది. మంగళవారం పాఠశాలకు వెళ్లలేదు. ఇంటి వద్ద తోటి స్నేహితులతో కలిసి ఆడుకుంటున్నది. ఈ క్రమంలో పాము శిరీష కాలుపై కాటు వేసింది. చిన్నారి కాలుపై రక్తం రావడంతో గమనించిన స్థానికులు ఆమెను ఆస్పత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందిందన్నారు. ఆమె తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. సర్పంచ్ భూక్యా లలిత, బీఆర్ఎస్ నాయకుడు భూక్యా వీరునాయక్ చిన్నారి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.